# నీటిబిందువు

**శ్రీరాజ్**

సరిగ్గా పది నిముషాల్లో పది గంటలవుతుం

మరో అయిదు నిమిషాల్లో జి.యస్. అ క్
కో వారి పడవలాంటి యింపోర్టెడ్ కా రు
వస్తుంది.

అందుల్లో అపర నరకాసురుడు లాంటి ఆ ఫీ
సరు దిగబడతాడు.

అంతే! ఆఫీసులో తుఫాను వాతావ రం
మొదలవుతుంది. ఇది చాలా కాలంగా ఆ ఫీ
సులో జరుగుతున్న అపూర్వ ఘట్టం. ఆ ను
అలాంటిలాంటి ఆఫీసరు కాదు. అందరి ల టి
ఆఫీసరు కారు. అసలు పట్టూ విడుపూలేని ఆఫీ
సరుగారు, డిపార్టుమెంటు రూల్సన్నీ ఔపో సన
పట్టారు. అతని చేతిలో చేతికి మించిన పవర ది.
పైగా కేపిటలిస్టుల అండదండలున్నా యి.
వాటితో ఎలాంటి మనిషినైనా పట్టి ఋ క ట్టేం
చగలడు. రోడ్డు పట్టించగలడు. తన చే ంది
ఉద్యోగులు - "అన్యాయం, అవినీతి, అక్ర ం"
లాంటి మాటలంటే, వాళ్ళ నినాదా కు,
ఆక్రందనలకు, అరుపులకు ఎర్రరంగు : సి.
రాతి కట్టడాల జైల్లో వేయించగలడు,

అతని డిక్షనరీలో మంచీ, జాలీ. దయ అనే
పదాలు లేవు. అతనిలో అలాంటి "కర ం"
పరివర్తనానికి కారణం - ఒక స్థితి నుండి రో
స్థితికి మారుతున్నప్పుడు ఒక వ్యవస్థ ప్పం
చిన ఆధారా అని చెప్పవచ్చును. అతనికిడ ్ష,
రతణ కల్పించిన ఆ వ్యవస్థ సామాన్య నది
కాదు. అతడు. కోట్లు సంఖ్యలో వేళ్ళుప కు
పోయి, బలిసిపోయిన మహావృక్షం.

అయితే, అలాంటి మహా వృక్షాన్ని ుద
లంటూ పెరకాలంటే ఓ సంఘటిత కి
కావాలి. చిన్న చిన్న నీటిబిందువులు స్తే
మహాసముద్రం ప్రళయం సృష్టిస్తే ఆ హా
మహావృక్షం కూకటి వేళ్లతో పెళ్ళగి బడి,
ప్రవాహంతో కొట్టుకుపోతుంది.

కానీ, చిన్న చిన్న నీటిబిందువులు లవ
లేదు. మహాసముద్రం అంతకన్న పర్ప లేదు.
ఆ పైన ప్రళయం సృష్టించబడలేదు. అ ుకే.
ఆ ఆఫీసులో అందరూ శాసిలయిపో రు.
వాళ్ళలో జఢత్వం పేరుకుపో ంది.
పేరుకు మాత్రం ప్రాణం ం డి,
కదులుతున్న నికార్పయిన శవాలుగా మిగిలి
పోయారు.

ఒకసారి —

జీవరత్నం గుండె నిబ్బరంతో, పద ందని
కూడగట్టుకొని ఆఫీసరుగార్ని ఎదిరిం ాడు.
కొండల్లో. కోనల్లో నిప్లవం మా గు ండెల్లోకి
వచ్చింది. నీ గుండెలు చీల్చి చెండాడ ం అని
నినాదాలు చేశారు.

ముతక దారాలతో విప్లవం పేరు కుట్ కట
కటాల వెనక్కి త్రోశారు, ఆ తర్వాత ఉద్యో
గాలు ఊడబీకి, వాళ్ళను కుటుంబాలతో సహా
రోడ్ల కెక్కించి, అడుక్కుతినే జనాభా క్కను
పెంచారు. ఎవరూ మాట్లాడటాని వీల్లేని
ఘరానా సంస్థ అది.



అవమానం భరించలేని జీవరత్నం శిలువకి కొట్టబడిన ఏసుక్రీస్తులా తనకి తాను ఉరికి బిగించుకొని, ప్రాణాలు విడిచాడు.

మరోసారి —

తన కన్నతండ్రి పోయాడన్న దుఃఖంతో ఆ రోజు రామేశం ఆఫీసుకి వెళ్ల లేకపోయాడు. తగిన కారణం చూపించి, ముందుగా సెలవు మంజూరు చేయించుకోలేదని సాకుచెప్పి,అతన్ని ఉద్యోగం నుండి ఆఫీసరుగారు ఊడబీకారు. అక్కడ మానవతా దృక్పథం మట్టి గలిసి పోయింది. అమాయకుణ్ని కాపాడటానికి కోర్టులు ఉన్నప్పటికి, వాటిని ఆ సంస్థ ఎప్పుడో కొనుక్కుంది.

రామేశం పూర్తిగా భవబంధాలు వదిలి, సన్యాసుల్లో కలిసిపోయి, ఆ తర్వాత రామేశం వెళ్ళి సెటిలయి పోయాడు.

ఇంకోసారి —

కొత్తగా పెళ్లయి, హనీమూన్‌కి బయలు దేరిన యామినీ కులకర్ణి, కులకర్ణితో సహా రైలు ప్రమాదంలో చిక్కుకుంది. కులకర్ణి గారు కాస్త చిన్న గాయాలతో బయటపడగా, యామినీ రెండు కాళ్ళు పోగొట్టుకుంది. కుంటి పెళ్లాం అక్కరలేదని కులకర్ణిగారు తప్పుకున్నారు. బతకడం తప్పదని తెలిసి, యామినీ ఆఫీసుకి వస్తే, ఆఫీసరుగారు ఆమెను నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేశారు. ఆ తర్వాత — "అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం" కళ్ళు తుడవడం కోసం యామినీని డిప్రమోట్ చేసి, రీ – యినిస్టేట్ చేశారు. ఉన్నవాళ్లు చట్టానికి "మందు" కొట్టించి, ఎప్పుడో నిద్రపుచ్చేరు. చాలా గొప్ప చట్టం. అతి గొప్పగా నిద్రపోతుంది.

సారీ —

ఇది ఎగ్జాజిరేషన్ అనుకుంటున్నారా? కాదు, ముమ్మాటికీ కాదు. నిజం. నిజం. నిజం. ఏ నిజానికైనా కావలసిన నిజం యిది.

ఇలాంటివి ఎన్నో ఆఫీసరుగారు చేశారు. అవన్నీ లెక్క కడితే, అతని విలువ కట్టనిలెక్క అవుతుంది. అతను ఆఫీసులో అడుగు పెడితే, సిబ్బందిలో దడ ప్రారంభం అవుతుంది. ఎప్పుడు ఎవరి కొంప కూలిపోతుందో అని అరచేతిలో ప్రాణాలు పెట్టుకుంటారు. పెదవి విప్పితే ప్రమోషన్లు పోతాయని బెంగపడిపోతారు. మాట్లాడితే ఉద్యోగాలు ఊడిపోతాయని భయపడిపోతారు. భయం. భయం. భయం. ఆ భయం విడిచి, బయటికిపోయి బతకాలని ఉన్నప్పటికీ, దేశంలో లక్షలాది నిరుద్యోగులు రాని వ్వడం లేదు.

మరి —

ఒకటి మాత్రం వాళ్ళకి బాగా తెలుసు. ఆఫీసరుగారి పరోక్షంలో స్వేచ్ఛగా, స్వేచ్ఛానువాదంతో అతని గురించి మాట్లాడుకుంటారు. తిట్టినవాళ్లు తిట్టకుండా, తిట్టిన తిట్టు తిట్టకుండా ఆఫీసగార్ని తిట్టుకుంటూ ఆనందిస్తారు. అలాంటి సమయాల్లో ఎంత స్వేచ్ఛ, ఎంత ఆనందం, ఎంత రిలీఫ్!

ఆ రోజు ఆఫీసులో అందరూ "అపర నరకాసురుడి" ని తిట్టుకుంటూ, విట్టకుంటున్నారు.

"సింహం – కుందేలు కథ మీకు తెలుసా?" సడన్‌గా వరప్రసాద్ ఒకటో తరగతి పిల్లల్ని అడిగినట్లు అందర్నీ ప్రశ్నించాడు. బాగా తెలిసిన వాళ్ళు తెలీదన్నారు. తెలిసినవాళ్లు కొంచెం తెలుసన్నారు. బొత్తిగా తెలియనివాళ్ళు తెలుసన్నారు. అదే వింత.

ఆ కథను కాస్త డ్రమటైజ్ చేసి, వరప్రసాద్ చెప్పాడు.

"కాబట్టి కథ అది. అందులో నీతి మనకి వద్దు. కుందేలులా సాహసం చేసే సాహసం మనలో లేదు. అంచేత - అడవిలో జంతువులకు, సింహానికి మధ్య జరిగిన ఒప్పందంలాంటిది. ఆఫీసరుగారికి మనకి మధ్య జరిగితే, వంతులవారీగా ఒక్కో రోజు, ఒక్కొక్కరం వెళ్ళి, అతనిచేత అక్షింతలు వేయించుకోవడమో, ఆగ్రహానికి గురికావడమో మంచిది. ఏమంటారు?"

విట్టు పేలింది. అంతా గొల్లున నవ్వేరు.

వరప్రసాద్ ఉద్యోగంలో చేరి పదాది కాలేదు. అందరిలో కుర్రవాడు. కొందరిలో పెంకివాడు. మరికొందరిలో పిచ్చివాడు. ఆ

...ప్ర... ..., ...ంవాడు, వచ్చువాడికి బరువు బాధ్యతలు లేవు అందుకే, అంత తేలిగ్గా, విట్టు వేసి నవ్వుతాడు. నవ్విస్తాడు.

ఆ నవ్వులునాలుగ్గోడల మధ్య వలయాల్లా ప్రతి ధ్వనిస్తున్నాయి.

అంతలో సరిగ్గా పది నిమిషాలు ముందుకి జరిగి, పది గంటలయింది.


ఆ తర్వాత మరో అయిదు నిమిషాల్లో జి. యస్ అండ్ కో వారి పడవలాంటి ఇంపోర్టెడ్ కారు వచ్చింది.

అందులో అపర నరకాసురుడు లాంటి ఆఫీసరు దిగబడ్డాడు.

అంతే! నాలుగ్గోడల మధ్య వలయాల్లా ప్రతిధ్వనిస్తున్న నవ్వులు వచ్చిన వాళ్ళలోకి వెనక్కి వెళ్ళిపోయాయి. విట్లు కట్టయిపోయాయి, వరప్రసాద్‌తో సహా ఎవరి సీటుకి వాళ్ళు అతుక్కుపోయారు. తపస్సమాధుల్లో ఋషుల్లా, నేలమీది గోతుల్లో కదులుతున్న శవాల్లా మారిపోయారు,

ఆఫీసరుగారు సరాసరి, సీరియస్‌గా, సినికల్‌గా తన ఛాంబరులోకి వెళ్ళిపోయారు.

తుఫాను వచ్చే ముందు ప్రశాంతత అంతటా అలుముకొంది గుండె గుండెకి నీరసం వచ్చేస్తుంది. రాబోయే ఉపద్రవాన్ని ఊహాచిత్రాలుగా మనసుకి చూపిస్తుంది.



కొన్ని క్షణాల్లో వాతావరణం క్లాస్టవుతుంది, వరప్రసాద్ విట్లు ఆఫీసరుగార్ని ప్లీజ్ చేస్తూ ఉండొచ్చు. వరప్రసాద్ మరో జీవ శవం అయిపోతాడు. తప్పదని అందరూ

...చారిస్తున్నారు,

గడియారంలో ముల్లు - పది, పదకొండు, ...న్నెండు .... మూడు, నాలుగు, అయిదు ...ంటలు చూపించాయి. ఈ మధ్యనే ఓవర్ ...లింగ్ చేయించిన గడియారం తప్పు చూపె...దు. కరక్ట్ టైం. ఆఫీసరు ఇంటర్‌కంలో ...వోని పిలవలేదు. ఫోన్‌లో పార్టీలతో మాట్లాలేదు. ఆఫీసులో ఎవర్నీ ఏమీ అడగలేదు. ...దయం మూసుకున్న ఛాంబరు తలుపులు ...రుచుకోలేదు.

కొంపదీసి హార్ట్ ఫెయిలై "గురుడు" టపా ...ట్టలేదు కదా? అవును. అతని మాట వినా ...నే రూలు లేదు. జీవచ్ఛవాల్లా బతికే ఆ...ఫీసు సిబ్బంది స్లేవరిని అంగీకస్తుందేమోగాని ... మోస్ట్ మెజస్టిక్ హార్టు ఎందుకు ఆమో...స్తుంది? ఆఫీసరుగారి అంతులు ఆజ్ఞలతో పని ...కుండా, ఎవర్నీ లెక్క చేయకుండా తనపని ...ర్వర్తిస్తూ ముందుకి సాగిపోతుంది ఇష్టంలేక ...తే అక్కడే అప్పుడే ఆగిపోతుంది. అను...న్నాడు వరప్రసాద్.

గడియారంలో అయిదు గంటలు వినిపిం...చాయి.

ఛాంబరు తలుపులు తెరుచుకున్నాయి.

ఆఫీసరుగారు చాలా నీరసంగా కారు దగ్గ...రకి వెళ్ళిపోయారు.

...విటీ మార్పు ?

...ందుకీ మార్పు ?

...న్నాళ్ళకి మార్పు ?

...ంతా అయోమయంగా వాళ్ళు వెళ్ళబెట్టారు.

నవ్వలేక, మాట్లాడలేక. పెదవి విప్పలేక బొమ్మగొట్టుకు పోయారు.

o o o

ఆఫీసరు గారికీ కూడా అందరిలా ఓ పేరు ఉంది. ఆ పేరుతో ఆఫీసులో పిలవటానికి ఎవరూ, సాహసించకపోయినా, బయట పెద్ద వాళ్ళ సర్కిల్లో, బంధువుల్లో అతన్ని "రాజేంద్ర" అని పిలుస్తారు.

రాజేంద్ర వయస్సు నలభయి సంవత్సరాలకి చేరలేదు. అతనికీ ఓ మనస్సుంది. అది మంచిదా, చెడ్డదా? అనేది వేరే ప్రశ్న. తన సెంటిమెంట్సుకి, గౌరవానికి, జీవితానికి దెబ్బతగిలితే, తన మనసు కూడా బాధపడుతుందనే విషయం రాజేంద్రకి ఆ రోజే తెలిసింది. మనసు యింత సున్నితమయిందా? కనిపించకుండా మనిషిని మెత్తగా పిసరు పిసరుగా కోస్తుందా? మనసు గురించి దానిలో భావసంచలనం గురించి అతను ఎప్పుడూ ఆలోచించలేదు.

ముందు రోజు —

రాజేంద్ర ఆఫీసునుండి తిరిగి రాగానే హాల్లో రిలాక్సయి కూర్చున్నాడు. అతనికి బెటర్ హాఫ్ బటర్ టీఫ్ తీసుకరావటానికి లోనికెళ్ళింది

లంకంత కొంప. ఆ లంకలో వాళ్ళిద్దరూ తప్ప ఎవరూ లేరు పిల్లా పిచ్చుకా, అయిన వాళ్ళు కానివాళ్ళు, ఎవరూ ఎవరూలేరు. మిసెస్ రాజేంద్రకి బోలెడంత తీరిక. అందుకే, రోజూ బోలెడంతసేపు నిద్రపోతుంది.

"పోస్ట్ సార్" కేక విని, రాజేంద్ర వీధి గుమ్మంవేపు చూశాడు. పోస్టుమెన్‌ని రమ్మన్నట్లు కళ్ళతో సైగ చేశాడు.

"అమ్మ గారికి రిజిస్టర్డ్ పార్సిల్ సార్.... మధ్యాహ్నం వస్తే, అమ్మగారు నిద్రలేవలేదు. అందుకని - ఇప్పుడొచ్చాను." పోస్టుమేన్ రిజిష్టర్డు పార్సిలు అందించాడు. రాజేంద్ర భార్య తరఫున సంతకం చేసి, పార్సిలు తీసుకున్నాడు.

పోస్టుమేన్ వెళ్ళిపోయాడు.

రాజేంద్ర పార్శిలు విప్పాడు. నమ్మలేని చీకటి నిజం బయట పడింది. లావణ్యకి రాసిన ఉత్తరం. ఆమెకి యిష్టమైన నెమలిపింఛం రంగు పట్టు చీర ప్రేమకానుక. ఉత్తరంలో పచ్చి శృంగారం ఉంది. అంటే? లావణ్య ఆ రకమ సంబంధం కట్టుకున్న వాడి కళ్ళ పడింది.

లావణ్య ఇలా ఎందుకు చేస్తుంది?

ఆమెలో ఇలాంటి అవినీతి ఉందా?

ఆమెను ఇలాగ తన నుండి ఎవరు దూరం చేస్తున్నారు?

మనసులో అలజడి మొదలయ్యింది. అతనిలో తెలివి తేటలు అక్కడే నిలిచిపోయాయి. ఆ క్షణంలో ఆమె గొంతు పిసికి, చంపేయాలన్నంత ఉద్రేకం వచ్చింది. కానీ, అతను అలా చేయలేకపోయాడు. ఆమంటే అతనికి పిచ్చి ప్రేమ. దాన్ని చంపుకోలేదు.

లావణ్య తిరిగి వచ్చింది.

రాజేంద్ర ఆమెకి కనిపించకుండా పార్శిలు తన బీరువాలో దాచాడు. ఆమెతో మాట్లాడలేదు. అతనిలో ముభావం చూసి, ఆమె కూడా మాట్లాడలేదు.

ఆ రాత్రి అతను నిద్రపోలేదు. ఆ ఉత్తరంలో కొన్ని మాటలు మళ్ళీ మళ్ళీ అతన్ని వెక్కిరించాయి. అప్పుడప్పుడు లాగి చెంపకాయలు కొడుతున్నాయి.

లావణ్య ఎప్పటికీ తల్లి కాదు. తన వల్ల ఆమెకి సంతానం కలగదని డాక్టర్లు నిక్కచ్చిగా చెప్పారు. ఆ నిజం ఆమెకి బాగా తెలుసు. అందుకే ఆమె "ఇలా" చేస్తుందేమో?

తను ఇంట్లో ఉండే సమయం చాలా తక్కువ. ఎప్పుడూ లావణ్యను లాలనగా చూడలేదు. ఆమె అందాల్ని, ఒంపు సొంపుల్ని పట్టించుకోలేదు. ఆమె ముద్దు ముచ్చట్లని తెలుసుకోవటానికి ప్రయత్నించలేదు. అందుకే. ఆమెలో "ఇలాంటి" అవినీతి ఉందేమో?

ఇందులో తన తప్పులేదు. లావణ్య తప్పు అసలులేదు. ఆమెను తప్పు దారి పట్టిస్తున్న ఆడర్టీ రాస్కెల్‌ది తప్పు. లావణ్యను "ఇలాగ" తన తన నుండి దూరం చేస్తున్న "ఆడర్టీ రాస్కెల్" ఎవడో తెలుసుకోవాలి. వాడ్ని ముక్కలు ముక్కలుగా నరికి, పోగులు పెట్టాలి. లావణ్య ద్వారా ఆడర్టీ రాస్కెల్ని తెలుసుకోవాలి.

గుండెల్లో నుండి ఉద్రేకం తన్నుకు వస్తుంది. ఒంట్లో రక్తం సల సల కాగిపోతోంది. మనిషి మీద మనసు ఒత్తిడి ఎలాంటిదో ఆ క్షణంలోనే రాజేంద్రకి అర్థం అయింది.

ఈ రోజు-

"ఎవడా కుమార్?...." భార్య కళ్ళలోకి సూటిగా చూస్తూ రాజేంద్ర ప్రశ్నించాడు.

ఆమెలో స్పష్టంగా తడబాటు కనిపించింది.

"ఏమిటా, ప్రశ్న?...." లావణ్య అడిగింది.

"నాకు సమాధానం కావాలి?"

"కుమారంటే?...."

"అదే నేనడుగుతున్న ప్రశ్న."

అతనిలో ఆవేశం ఆమె గ్రహించింది. భయోమయంగా ఉంది. అందుకే, సమాధానం చెప్పింది.

"నాకు తెలీదు."

"ఆడ వాళ్ళకి నిజాన్ని దాచడం, అబద్ధాన్ని అందంగా చెప్పడం బాగా తెలుసు....చూడూ! నీతో ఆ సంబంధం పెట్టుకున్న ఆడర్టీ రాస్కెల్ ఎవడో నాకు తెలియాలి. ఊఁ, చెప్పు...."

"మీకు మతి పోయిందా? ఏమిటి మీరు మాట్లాడుతున్నారు? మీ మాటలు నాకర్థం కావడంలేదు."

ఆమె చెంప ఛెళ్ళు మంది.

బయట ఆఫీసు కారు హారను వినిపించింది.

రాజేంద్ర విసురుగా వెళ్ళిపోయాడు.

ఆఫీసులో తన ఛాంబరులో కూర్చొని, రోజు రోజంతా ఆలోచించాడు. తన సర్కిల్లో ఉన్న మనుషులందర్నీ అనుమానించాడు. వాళ్ళకి లావణ్యకి మధ్య "చనువును" భూతద్దాలతో వెదికి, విసిగిపోయాడు. ఆడర్టీ రాస్కెల్ హిచ్‌కాక్ సినిమాలో విలన్‌లా తన ఆలోచనకి ఊహాకి అందటం లేదు. ఫలితంగా ఆఫీసులో



విషయాల్ని పట్టించుకోలేదు.

రేపటి రోజు—

ఏం జరుగుతుందో అతను ఊహించగలడు. తనకి నిజం తెలిసిపోయిందని ఆడర్టీ రాస్కెల్ తో లావణ్య చెప్తుంది. వాడు ఆలోచి... చి, పథకం వేస్తాడు. ఓ రోజున ఇంట్లోనగా ... పట్టుకొని,వాడి వెంట వెళ్ళిపోతుంది అవమా... నం అవమానం, అవమానం. తను సొసై... అవమానంతో తలెత్తుకు తిరగలేడు. లా... కోసం పోలీసు కంప్లయింటిచ్చి, అంద... మరీ చులకన కాలేడు. అంతకన్న లా... చచ్చిపోయిందని అనుకుంటే సరిపోతుంది. ...నీ, తను అలా అనుకోలేడు. ఆమె కనిపించక... తే తను బతకలేడు.

జీవితంలో ఊహించని మలుపు ... తిరుగుతుంది.

.... .... ....

ఆ భార్యా భర్తల మధ్య చాలా ... ఘర్షణ జరిగింది.

ఎంత ప్రయత్నం చేసినా, తనకి కావ...సిన సమాధానం దొరకడం లేదు, రాజేంద్రకి ... సారి లావణ్య కన్నీరే సమాధానం ...వు తోంది.

"లావణ్యా! ఆడర్టీ రాస్కెల్ బతక...నికి వీల్లేదు. వాడ్ని చంపితేగాని నా కసి తీ...దు. మనిద్దరి మధ్య అశాంతిని తెచ్చిన వాడు ...ండ కూడదు. ప్లీజ్, చెప్పు....నిన్ను నేను ...ంపు కోలేను. నా మాట నమ్ము...."

"మీరు లేనిపోని అనుమానంతో ...చ్చి పోతున్నారు. నన్ను అవమానంతో బాధ ...డు తున్నారు. మీకు చేతులెత్తి మొక్కు...ను. నాకు ఏవరితో ఎలాంటి సంబంధం లేదు. ...న్న నమ్మండి."

మళ్ళీ ఏడుపు కన్నీళ్లు ప్రమాణాలు.

"అంతా నటన ఆకళ్ళలో నీళ్లు గ్లిస...వి, నిజం బయట పడేవరకు నిన్ను నమ్మను.'

రాజేంద్ర బెదిరించాడు. సాధించా...డు. శాసించాడు.

ఎందరోన్ని గుప్పెట్లో ఉంచి. తన ...ప్పు చేతల్లో నడిపించగల రాజేంద్రకి లావ...ను అదుపులో పెట్టడం ఏమంత కష్టమైన విష...యం కాదు. ఆమె పేరుతో వచ్చే ఉత్తరాల్ని ...నకే యిమ్మని పోస్టుమేన్ తో చెప్పాడు. ఆ ...టికి వచ్చేపోయే మనుషుల్ని కనిపెట్టమని ...ట మాలికి చెప్పాడులావణ్య స్నేహితుల మీద అనుమానం ఉంచాడు.

ఆరోజు రాజేంద్ర ఇంటికి ఫోన్ చేశాడు. జవాబు లేదు. దాదాపు అరగంటసేపు రిసీవరు పట్టుకున్నాడు. నో రిప్లయ్- వెంటనే ...ంటికి వెళ్లాడు. లావణ్య ఇంట్లోలేదు. తోటమాలిని అడిగితే, ఎవరో అబ్బాయితో లావణ్య వెళ్ళి నట్లు చెప్పాడు.

ఇంట్లోకి అడుగు పెడుతున్న లావణ్య భర్తని చూసి గతుక్కుమంది మళ్ళీ ఘర్షణ మొదలయ్యింది. ఆమె చెప్పే అబద్ధపు నిజాన్ని అతను వినలేకపోయాడు ఆమె మీద చెయ్యి చేసుకున్నాడు. ఆమె మొండి వైఖర్న-అతన్ని రాక్షసుడిగా మారుస్తోంది.

లావణ్య బయటకు వెళ్ళకుండా చాలా కట్టుదిట్టాలు చేశాడు, రాజేంద్ర.

అతను ఆఫీసుకి వెళ్లలేదు. తల భారంగా పట్టుకొని, హాల్లో కూర్చున్నాడు. చాల సేపట్నుంచి ఫోను మోగుతుంది. అతనిలో ఓ ఆలోచన తలెత్తింది. ఆ సమయంలో తను ఇంట్లో ఉండడని తెలిసి, ఆడర్టీ రాస్కెల్ ఫోను చేస్తున్నాడేమో? వెంటనే, రాజేంద్ర రిసీవరు అందుకున్నాడు.

"డియర్, లావణ్యా! అయాం సారీ.... మీ ఆయన మన మీద పెద్ద క్రయింబ్రాంచిని వేశాడు. అందుకే, నేను రాలకపోతున్నాను. వీలు చూసుకొని, నువ్వే నన్ను కలుసుకో.... లావణ్య!"....ఇటు నుండి జవాబు లేకపోయే సరికి, ఆడర్టీ రాస్కెల్ కి అనుమానం కలిగి, వెంటనే డిస్కనెక్ట్ చేశాడు.

వెంటనే రాజేంద్ర టెలిఫోన్ ఎక్స్ఛేంజికి రింగ్ చేసి, ఆడర్టీ రాస్కెల్ అడ్రసు తెలుసుకోవాలని ప్రయత్నం చేశాడు కానీ, వాళ్ళు రిగ్రెట్ అన్నారు.

ప్రతి క్షణం అతనితో మెంటల్ టెన్షన్ ఎక్కువవుతుంది. అతనికీ, లావణ్యకీ మధ్య దగ్గరలోనే దూరం పెరుగుతుంది.

రాజేంద్ర పూర్తిగా ఆఫీసు విషయాల్ని పట్టించుకోవడం మానుకున్నాడు. నెలరోజులు తిరగాయి. ఆఫీసులో సిబ్బందికి చాలా హాయిగా ఉంది. ఆఫీసరుగారి దూషణ భూషణ తిరస్కారాలకు దొరకడంలేదు. బానిసత్వంలేని మనిషి ఎంత స్వేచ్ఛగా నవ్వగలడో వాళ్లు అనుభవంతో తెలుసుకున్నారు.

.... .... ....

రాజేంద్రకి పోస్టుమేన్ ఓ ఉత్తరం ఇచ్చాడు. ఆడర్టీ రాస్కెల్ లావణ్యకి రాశాడు.అందులో మూడు వాక్యాలు మించిలేవు.

"డియర్, నువ్వు రాసిన ఉత్తరం అందింది. నీ కోసం నా ప్రాణం అయినా యిస్తాను. నువ్వు కోరినట్లు మనం దూరంగా పారిపోదాం-నీ...."

ఆడర్టీ రాస్కెల్ పేరు చదవటానికి అతని మనసు అంగీకరించలేదు. కోపంగా ఉత్తరాన్ని నలిపి వేశాడు. వేసిన సంకెళ్ళను తెంచుకొని, వాడితో లావణ్య లేచిపోతుంది. తనతో తెంచుకోవటానికి ఆమె సిద్ధపడుతుంది. గట్లు తెంచుకొని, పరుగులు తీసే ప్రవాహానికి అడ్డు వేయాలంటే, నిర్దుష్టమైన ఓ నిర్ణయం తీసుకోవాలి.

వెంటనే రాజేంద్ర హెడ్డాఫీసుకి ఫోనుచేసి. దూరంగా ఉన్న ఆఫీసుకి తనని బదిలీ చేయమని అడిగాడు. అప్పటికప్పుడే ఫోను ఆర్డర్సు యిమ్మని పాధేయపడ్డాడు.

ఆ రాత్రికి రాత్రే లావణ్యతో సహా రాజేంద్ర-ఆ ఊరును, ఆ ఆఫీసును ఆడర్టీ రాస్కెల్ని విడిచి, దూరంగా వెళ్ళిపోయాడు.

.... .... ....

అంతవరకు గుక్క తిప్పుకోకుండా కథ చెప్పిన అతను ఒక్క క్షణం ఆగాడు. క్లాసులో ఆఫీసరు ట్రెయినీస్ అంతా అతని వేపే చూస్తున్నారు.

"డియర్, స్టూడెంట్స్! ఆ విధంగా అపర నరకాసురుడు లాంటి రాజేంద్ర పీడ ఆఫీసుకి వదిలింది. మనసు మీద దెబ్బ పేస్తే ఎలాంటి రాక్షసుడైనా ఓడిపోతాడు.ఈ కథలో నిజానికి లావణ్య ఎలాంటి తప్పూ చేయలేదు. లావణ్యతో అక్రమ సంబంధం ఉన్న "డర్టీ రాస్కెల్" పాత్ర కేవలం కల్పితం ఆ ఆఫీసులో పనిచేసే ఓ కుర్రవాడు, వెంకి వాడు, పిచ్చి వాడు అయిన ఓ గుమాస్తా తన కల్పనతో రాజేంద్రను దెబ్బకొట్టాడు. ఏ మారణ ఆయుధాలు కలిగించనంతటి హింసకు గురి చేశాడు.

"పూర్వం దేవుడు అవతారాలు ఎత్తి ప్రజలను హింసించే రాక్షసులను చంపే వాడట. అలా చంపడం తప్పు కాదట. పైగా ఆ దేవుడ్ని నెత్తిన పెట్టుకొని పూజించే వారట. ఈ కథతో అదే న్యాయాన్ని ఎందుకు అన్వయించుకో కూడదు. అఫ్ కోర్సు, రాజేంద్ర పీడ వదిలించుకోవటానికి, లావణ్యకు అన్యాయం చేయక తప్పలేదు,మంచి కోసం కొందరు అమాయకులు బలి కాక తప్పదు. కుర్ర గుమాస్తా చేసింది తప్పు కాదేమో?

మైడియర్ ఫ్రెండ్స్! నీటి బిందువు సామాన్యమైనది కాదు. అది ఒక కన్నీటి బిందువు కావచ్చు. ఆ కన్నీటిలో సుఖం, సంతోషం, దుఃఖం, ఆవేశం, ఎన్నో ఎన్నో మిళితమై ఉన్నాయి. అది ఎలాంటి ప్రళయాన్నయినా సృష్టించగలదు. ఇది సత్యం జీవిత పాఠం మీ కొత్త జీవితంలో మార్గదర్శకం కాగలదని నమ్ముతున్నాను.

విష్ యూ ఆల్ ది బెస్ట్ యిన్ యువర్ కెరీర్."

ఆ కథ చెప్పడంలో గల అతని అంతర్యాన్ని ట్రెయినీస్ పసిగట్టారు.

అక్కడ సీనియర్ ఇనస్పెక్టరుగా వ్యవహరింపబడుతున్న వరప్రసాద్ తెల్ల వెంట్రుకల్ని సరిచేసుకుంటూ, క్లాసురూం అవతలికి వెళ్ళిపోయాడు. వరండాలో ముందుకి కదులుతున్న అతను మహాజ్ఞానిలా ఆఫీసరు ట్రెయినీస్ కి కనిపించాడు.